556) బలహంస

ప॥ మిక్కిలి జాణవు నీవు మే మేమి బాతి। పక్కన నీవన్నిటాను బదికితే జాలదా॥

చ॥ కూరిములు చల్లుతానె కొసరే గుణము మాది। నేరుపు మాకున్నదా నేరమే కాకా।
మేరతోడి మమ్మేల మేకులు సేసేవు రతి। ధీరుడవు నీవు మ తెరువు రా వలెనా॥

చ॥ నించే సరసములోనె నిండు విరసము మాది। మంచితనమున్నదా మాటలే కాకా।
యెంచనేల మమ్ము నీవు యిల జాణలలోనెల్ల। అంచె నూడి పడ్డ వాడవంత మాతో వలెనా॥

చ॥ చనవున గూడుతానె జంకించే గుణము మాది। తనివి మాకున్నదా తమియే కాక।
అనుగు శ్రీవేంకటేశ అలమేలుమంగ నేను। పెనగి కూడితి వింక బెట్టి నవ్వవలెనా॥